ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు 11వ వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఖతార్ చేరుకున్నారు.

2. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు న్యూఢిల్లీలో రెండు రోజుల జాతీయ వ్యవసాయ సదస్సును ప్రారంభిస్తారు.

3. దేశంలోని వంద కోట్లకు పైగా ప్రజలకు సామాజిక భద్రతను కల్పిస్తున్నామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చెప్పారు.

4. ఆసియా క్రీడలు పురుషుల క్రికెట్ లో భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో భారత్ నేరుగా సెమీ ఫైనల్స్ లోకి ప్రవేశించింది.

------------------------------

**SITHARAMAN DOHA**

ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు 11వ వార్షిక సమావేశం, 2026 AIIB పెట్టుబడిదారుల చర్చలో పాల్గొనేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఖతార్ లోని దోహా చేరుకున్నారు. ఈ వార్షిక సమావేశంలో AIIB వ్యూహాత్మక మార్గాలు, కార్యాచరణ ప్రాధాన్యతలు, భవిష్యత్తు అజెండాపై చర్చించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు, విధాన కర్తలు, భాగస్వామ్యులు పాల్గొంటారు.

**NSD**

------------------------------

**SHIVRAJ RABI CAMPAIGN**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు న్యూఢిల్లీలో 'రబీ క్యాంపెయిన్ 2026' లో భాగంగా, రెండు రోజుల జాతీయ వ్యవసాయ సదస్సును ప్రారంభిస్తారు. రాబోయే రబీ సీజన్‌కు సంబంధించిన కీలక ప్రాధాన్యతలు, సన్నద్ధతపై చర్చించేందుకు వ్యవసాయ శాఖ ఈ సదస్సును నిర్వహిస్తోంది. కేంద్ర-రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేయడం, వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత, సుస్థిరత, రైతుల ఆదాయాలను పెంచేందుకు సమన్వయంతో కూడిన, ఫలిత-ఆధారిత వ్యూహాన్ని రూపొందించడంపై ఈ రెండు రోజుల సదస్సు దృష్టి సారిస్తుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల జరిగిన వ్యవసాయ జోనల్ సదస్సుల కీలక ఫలితాల ఆధారంగా  ఈ చర్చలు జరుగుతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------------

**BJP NADDA**

ప్రతిపక్ష పార్టీలు రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ట పాలు చేసి , బలహీనపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఆరోపించారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... ప్రతిపక్ష నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దేశంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

వారు చేసిన వాదనలను ఎన్నికల సంఘం త్రోసి పుచ్చినప్పటికీ, ప్రతిపక్షాలు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అధికారాన్ని చేజిక్కించుకోవడం, వంశపారంపర్య రాజకీయాలను పెంచి పోషించడం, వ్యక్తిగత ప్రయోజనాలు పొందడమే వారి ఏకైక లక్ష్యమని, ప్రజలకు సేవ చేయడం కాదని కూడా JP నడ్డా ఆరోపించారు.

**NSD**

---------------------------------

**DEF BRIAN MAST**

రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, అమెరికా ప్రతినిధుల సభ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ప్రతినిధి బ్రాన్ మాస్ట్ నేతృత్వంలోని ఉభయపక్ష ప్రతినిధి బృందంతో

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, పారిశ్రామిక, సాంకేతిక సహకారంపై ప్రత్యేక దృష్టితో భారత సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------------**

**PORTAL LAUNCH - RAJIV RANJAN**

కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఈ పశువుల బీమా పోర్టల్‌ను ప్రారంభిస్తారు. దేశంలో పశువుల బీమా సేవల డిజిటల్ పరివర్తనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ పోర్టల్ పశువుల బీమా కోసం ఒకే, సమీకృత డిజిటల్ వేదికను అందిస్తుందని పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ తెలిపింది. పశువుల బీమా పథకం కింద బీమా చేయించిన జంతువుల విషయంలో, ఇది విధానాల జారీ, క్లెయిమ్ ప్రాసెసింగ్, పర్యవేక్షణ, రిపోర్టింగ్‌ను సులభతరం చేస్తుందని పేర్కొంది. ఈ పోర్టల్ హిందీ, ఇంగ్లీషుతో పాటు 11 ప్రాంతీయ భాషలలో కూడా అందుబాటులో ఉంటుందని తెలిపింది.

**NSD**

**-------------------------------**

**PM SUBHASHITAM**

ధర్మ, అర్థ, కామ, మోక్ష అనే నాలుగు జీవిత లక్ష్యాల సాధనలో ఆరోగ్యకరమైన జీవనం ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామాజిక మాధ్యమ పోస్టులో సంస్కృత సుభాషితాన్ని పంచుకుంటూ ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు.

**NSD**

**-------------------------------**

**MANDAVIYA-NTL CONFERENCE**

దేశంలోని వంద కోట్లకు పైగా ప్రజలకు సామాజిక భద్రతను కల్పిస్తున్నామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఇందులో 60 కోట్లకు పైగా పౌరులకు 5 లక్షల రూపాయల ఆరోగ్య భద్రత, 25 కోట్ల మందికి ఈఎస్ఐసి ఆరోగ్య రక్షణ, 80 కోట్లకు పైగా

ప్రజలకు ఉచిత ధాన్యాలు, రైతులకు, మహిళలకు అందించే ఆర్థిక సహాయం ఉన్నాయని అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సదస్సు పురస్కారల జాతీయ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. దేశ సుస్థిరాభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మాండవీయ తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరూ కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

-------------------------------

**PM BHAGAT SINGH**

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు, అమరవీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. భగత్ సింగ్ తన ధైర్యసాహసాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త శక్తిని అందించారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దేశ గౌరవం కోసం సర్వస్వం త్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి, దేశంలోని యువత ధైర్యసాహసాలకు, సంకల్పానికి ప్రతీక అని ప్రధానమంత్రి కొనియాడారు.

**NSD**

-------------------------------

**RAJNATH - BHAGAT SINGH**

విప్లవకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనకు నివాళులర్పించారు. భగత్ సింగ్ చిన్న వయసులోనే మాతృభూమి విముక్తికై  ప్రాణ త్యాగం చేశారని రక్షణ మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. భగత్ సింగ్ ధైర్యం, అచంచల దేశభక్తి, అంకితభావం నేటికీ యువతకు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. భగత్ సింగ్ జీవితం, త్యాగం, అమరత్వం పౌరులకు దేశ సేవ పట్ల వారి కర్తవ్యాలను గుర్తు చేస్తాయని, బలమైన, ఆత్మనిర్భర, సుసంపన్నమైన దేశాన్ని నిర్మించాలనే సంకల్పాన్ని బలోపేతం చేస్తాయని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

-------------------------------

**PM - LATA MANGESHKAR**

ఈరోజు లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు నివాళులర్పించారు. లతా మంగేష్కర్ తన గాన ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిని ప్రకాశింపజేశారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. తన మధురమైన స్వరంతో దేశాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. భారతీయ సంగీత ప్రపంచానికి లతా మంగేష్కర్ చేసిన అసమానమైన సేవ రాబోయే తరాలకు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**DAY ASIAN GAMES - CRICKET**

ఆసియా క్రీడలు పురుషుల క్రికెట్ లో భాగంగా, జపాన్ లోని ఐచి నగోయలో ఈరోజు భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐసీసీ టీ20ఐ ర్యాంకింగ్స్ లో మొదటి స్థానంలో ఉన్న భారత జట్టు నేరుగా సెమీ ఫైనల్స్ లోకి ప్రవేశించింది. సెమీ-ఫైనల్‌లో భారత్, నేపాల్-శ్రీలంక జట్ల మధ్య జరిగే క్వార్టర్-ఫైనల్ విజేతతో తలపడుతుంది.

**NSD**

--------------------------------

**ASIAN GAMES**

జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఈరోజు జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత క్రీడాకారిణి ఈషా సింగ్ రజత పతకం సాధించింది. 38 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి ఈ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు జరిగిన మహిళల అండర్-78 కేజీల కురాష్ ఈవెంట్‌లో భారత అథ్లెట్ పింకీ బల్హారా కాంస్య పతకం సాధించింది. క్వార్టర్ ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన లిమ్ గరామ్‌ను 3-0 తేడాతో ఓడించి ఆమె ఈ పతకాన్ని గెలుచుకుంది.

మహిళల బాక్సింగ్ ఈవెంట్‌లో 75 కిలోల విభాగంలో జరిగిన క్వార్టర్ ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన సియోంగ్ సూయోన్‌పై 5-0 తేడాతో విజయం సాధించిన భారత ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ పతకాన్ని ఖాయం చేసుకుంది.
ప్రస్తుతం పతకాల పట్టికలో భారత్ 12వ స్థానంలో ఉంది. నాలుగు స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్యాలతో భారత్ మొత్తం 39 పతకాలు సాధించింది.

**NSD**

--------------------------------

**IMD WEATHER**

ఉత్తరాఖండ్, కర్ణాటక, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురతో సహా ఈశాన్య భారతదేశంలోని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, బీహార్, మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఒడిశాలో ఈరోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే నెలకొంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------------

**PM- CHESS**

ఉజ్బెకిస్తాన్ సమర్‌ఖండ్ లో జరిగిన 46వ చెస్ ఒలింపియాడ్ లో ప్రతిష్టాత్మక నోనా గాప్రిందాష్విలి ట్రోఫీని గెలుచుకున్న భారత చెస్ క్రీడాకారులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. వారి అభిరుచి, పట్టుదల ఆదర్శప్రాయమని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ విజయాలు మరెంతో మంది యువతను చెస్ లో, రాణించేందుకు ప్రేరేపిస్తాయని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

**NSD**

--------------------------------

**SHUKLA DP-I 28.09.2026**
**SITHARAMAN DOHA**

Union Finance Minister Nirmala Sitharaman has reached Doha in Qatar to participate in the 11th Annual Meeting of the Asian Infrastructure Investment Bank (AIIB) and the AIIB Investors Dialogue 2026. The Annual Meeting will bring together member delegations, policymakers, and other stakeholders from around the world to discuss the AIIB’s strategic direction, operational priorities and future agenda.

**<><>SAMARTH/ANKIT/0956 HRS**

**GAURAV DP-I 28.09.2026**

**MANDAVIYA-NTL CONFERENCE**

Union Labour and Employment Minister Dr Mansukh Mandaviya today said that over one hundred crore people in the country receive social security coverage. This includes five lakh rupees health security coverage for over 60 crore citizens, ESIC health security for 25 crore people, free grains to over 80 crore people and financial assistance to farmers and women. The Minister was addressing the National Conference on Industrial Relations and Labour and Awards in New Delhi. Dr Mandaviya said that the Government is working to sustain the growth of industries as well as promote the welfare of workers for sustainable development of the country. He also called on all stakeholders to work together to emerge as a developed nation till 2047.

**BYTE-MANSUKH MANDAVIYA**

**RISHU/AMAN/1204 HRS**

**GAURAV DP-1 28.09.2026**
**BJP- NADDA**

BJP today hit out at the opposition parties of attempting to malign and weaken the nation's autonomous and constitutional institutions. Talking to media in New Delhi, Senior BJP Leader and Union Minister Jagat Prakash Nadda accused the opposition leaders of misleading the public and attempting to create confusion in the country. He alleged that the

opposition was vitiating the atmosphere even after the Election Commission has rejected the claims made by them. He also alleged that their only objective is to seize power, nurture dynastic politics and reap personal benefits and not to serve the people.

**BYTE- JP NADDA**

**BHANU/AMAN/1155 HRS**

**GAURAV EPII 28.09.26**

**ASIAN GAMES**

**In Asian Games 2026 in Japan, India's Esha Singh won silver medal in women's 25 metre pistol individual competition at Aichi-Nagoya today. The 21-year-old shooter won medal with 38 points to finish second. Indian athlete Pincky Balhara secured bronze medal in the women's under-78kg kurash event at Aichi-Nagoya today. She won the medal after defeating South Korea's Lim Garam 3-0 in the quarterfinals.**

Earlier, the Indian men's cricket team has entered the semi-final without even taking the field after its quarter-final against Afghanistan was abandoned due to inclement weather at Aichi- Nagoya in Japan today.

The defending champion side made it to the last four as it is ranked No.1 in the ICC T20I rankings while Afghanistan is currently placed 10th. India will take on winners of the quarter-final between Nepal and Sri Lanka in the semi-final.

**In women's boxing event, Indian Olympic medallist Lovlina Borgohain secured medal in 75 kilogram categary with a 5-0 quarterfinal won over South Korea's Seong Suyeon.**

Currently, India are currently placed 12th in the medal standings and its overall tally has reached 39 with four gold, **seventeen** silver and **eighteen** bronze.

**VIKAS/PTI/ANI/NET/1155**

**GAURAV EP-II**

**28.09.26**

**DAY ASIAN GAMES- CRICKET**

In Asian Games 2026, the Indian men's cricket team has entered the semi-final without even taking the field after its quarter-final against Afghanistan was abandoned due to inclement weather at Aichi- Nagoya in Japan today. The defending champion side made it to the last four as it is ranked No.1 in the ICC T20I rankings while Afghanistan is currently placed 10th. India will take on winners of the quarter-final between Nepal and Sri Lanka in the semi-final. There has been consistent rain in Nagoya for the past few days and even a curtailed match was a remote possibility on the day. Currently, India are currently placed 12th in the medal standings and its overall tally has reached 37 with four gold, sixteen silver and seventeen bronze.

**VIKAS/PTI/1039**

**SHUKLA DP-I 28.09.2026**

**DEF-BRIAN MAST**

Defence Secretary Rajesh Kumar Singh, met with a bipartisan delegation from the United States House of Representatives, led by Representative Brian Mast, Chairman of the House Foreign Affairs Committee. Defence Ministry said that the discussion centred around the evolving India-US Comprehensive Global Strategic Partnership with special emphasis on defence industrial and technological cooperation.

**<><>RISHU/BHANU/1056 HRS**

**GAURAV DP-I 28.09.2026**

**PM SUBHASHITAM**

Prime Minister Narendra Modi today highlighted that good health as the main foundation for attaining the four goals of life which are Dharma, Artha, Kama, and Moksha. The Prime Minister said this while sharing Sanskrit Subhashitam in a social media post.

**<><>NITIKA/BHANU/1058 HRS**

**GAURAV DP-I 28.09.2026**

**PM - CHESS**

Prime Minister Narendra Modi has congratulated Indian Chess players on defending the prestigious Nona Gaprindashvili Trophy at the 46th Chess Olympiad in Samarkand, Uzbekistan. In a social media post, Mr Modi said that their passion and determination are exemplary. He wished that these successes would motivate several more youngsters to play chess and excel.

**<><>BHANU/1033 HRS**

**SHUKLA DP-I 28.09.2026**
**RAJNATH - BHAGAT SINGH**

Defence Minister Rajnath Singh has paid tributes to revolutionary and freedom fighter Bhagat Singh on his birth anniversary today. In a social media post, the Defence Minister said that even at a young age, Bhagat Singh made the supreme sacrifice for the freedom of the motherland. He added that Bhagat Singh's indomitable courage, unwavering patriotism, and dedication to the nation continue to inspire the youth even today. He further said that the life, sacrifice, and martyrdom of Bhagat Singh reminds the citizens of their duties toward national service and strengthen the resolve to build a strong, self-reliant, and prosperous India.

**SAMARTH/0909 HRS**

**SHUKLA MP-I 28.09.2026**
**REV PM - BHAGAT SINGH**

Prime Minister Narendra Modi has paid tributes to freedom fighter Shaheed Bhagat Singh on his birth anniversary today. In a social media post, Mr Modi said that with indomitable courage and valor, Bhagat Singh infused new energy into the freedom movement. The Prime Minister added that Bhagat Singh's spirit of sacrificing everything for the honor of the nation is a symbol of the courage and resolve of India's youth.

**The Prime Minister also shared a video paying tribute to Bhagat Singh.**

**https://x.com/narendramodi/status/2104392565818790216?s=20**

**SAMARTH/0810**

**SHUKLA MP-I 28.09.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall Uttarakhand, South Interior Karnataka and Andaman and Nicobar Islands today. It has also predicted thunderstorms accompanied with lightning and gusty winds over North Eastern parts of India including Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura during the next two days. According to IMD, Himachal Pradesh, Rajasthan, Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Bihar, Madhya Maharashtra, Marathwada, Odisha and Telangana are also likely to witness the similar weather conditions today.

**CB/SAUMYA/AMAN/0726**

**SHUKLA MP-I 28.09.2026**

**PM - BHAGAT SINGH**

Prime Minister Narendra Modi has paid tributes to freedom fighter Shaheed Bhagat Singh on his birth anniversary today. In a social media post, Mr Modi said that with indomitable courage and valor, Bhagat Singh infused new energy into the freedom movement. The Prime Minister added that Bhagat Singh's spirit of sacrificing everything for the honor of the nation is a symbol of the courage and resolve of India's youth.

**SAMARTH/0802**

**SHUKLA MP-I 28.09.2026**

**PM - LATA MANGESHKAR**

Prime Minister Narendra Modi has paid tributes to Bharat Ratna Lata Mangeshkar on her birth anniversary today. In a social media post, Mr Modi said that Lata Mangeshkar illuminated the name of India across the world with her divine singing talent. The Prime Minister added that Lata Mangeshkar not only adorned and enriched the country with her melodious notes but also steadfastly encouraged every endeavor linked to the prosperity of India. He also said that Lata Mangeshkar's unparalleled contribution to the world of Indian music will remain memorable for ages to come.

**SAMARTH/0758**

**SHIVRAJ- RABI CAMPAIGN**

Agriculture and Farmers' Welfare Minister, Shivraj Singh Chouhan will inaugurate a two day National Conference on Agriculture for Rabi Campaign 2026 in New Delhi today. The Department of Agriculture and Farmers' Welfare will organise the Conference to deliberate on key priorities and preparedness for the forthcoming Rabi season. In a statement, Agriculture Ministry said that the two-day Conference will focus on strengthening Centre-State coordination and evolving a coordinated, outcome-oriented strategy for enhancing agricultural production, productivity, sustainability and farmers' incomes. The deliberations will also build upon the key learnings and outcomes of the recently held Zonal Conferences on Agriculture.

The first day will comprise three rounds of parallel thematic group discussions covering three broad areas. These areas include Atmanirbharta, Diversification and Production Growth, Sustainability and Climate-Resilient Agriculture and Digital Agriculture, Infrastructure, Financing and Risk Management. It noted that the second day will focus on the key learnings from the Zonal Conferences and outcomes of the thematic discussions held on the first day.

The Conference will also provide an opportunity for State Agriculture Ministers to share their views and experiences, state priorities and suggestions for agricultural development and Rabi season preparedness.